సదర్ సమ్మేళనం మత సామరస్యానికి ప్రతీక

కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

కవాడిగూడ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకుని జంటనగరాలలో ఉన్న యాదవులు నిర్వహించే సదర్ సమ్మేళనం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సదర్ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌లు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ఏర్పాటు చేసిన దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దున్నపోతుల విన్యాసాలకు అనుగుణంగా నాయకులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, రాష్ట్ర నాయకులు పి.ఎన్.చారి, పరిమళ్‌కుమార్, జి.వెంకటేష్, సురేష్‌ముదిరాజ్, జమల్‌పురి నందు, మహేందర్‌బాబు, డివిజన్ అధ్యక్షుడు సలంద్రి దిలీప్ యాదవ్, నాయకులు కృష్ణారి, రాగం రవి, ధన్‌రాజ్, లింగంగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సత్యనారాయణ, రమేష్, శివశంకర్, ముషీరాబాద్ నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సదర్ వేడుకల్లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్



సదరు వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్, సదరు ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిబాబుయాదవ్



సదర్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఎం.అనిల్‌కుమార్ యాదవ్, విజయ్‌యాదవ్ తదితరులు

యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

- రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

రాంనగర్ : సదర్ వేడుకలు యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని అఖిలభారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.విజయ్ యాదవ్, నగర నాయకులు సలాంద్రి శ్రీనివాస్‌యాదవ్, రాంనగర్ శాఖల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రాంనగర్ చౌరస్తాలో సదర్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనాయాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, జాతీయ నాయకుడు ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌లు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం అందించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఎం.నాగేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొన్నం అశోక్‌గౌడ్, కరణం సురేష్, ఆనంద్ ముదిరాజ్, కిరణ్, బీజేపీ నాయకులు పూస రాజు, గడ్డం నవీన్, పార్థసారథి, కలకోట అరుణ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు. దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

స్టెప్పులేసి ఆకట్టుకున్న మాజీ కార్పొరేటర్

ముషీరాబాద్‌లో నిర్వహించిన సదర్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మీహరిబాబుయాదవ్ మహిళలతో కలిసి నృత్యాలు చేసి సందడి చేశారు.

వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ, సీఐ, ఎస్‌ఐలు

ముషీరాబాద్ సదర్ వేడుకల్లో చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్, సీఐ రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నరాజులతో కలిసి ఫొటోలు దిగి సందడి చేశారు. రాంనగర్ సదర్ వేడుకల్లో ముషీరాబాద్ ఎస్‌ఐ షేక్ నస్రీనా పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో వేడుకల్లో హాజరైన ఎంపీ ఈటల

ముషీరాబాద్ : తెలంగాణ సదరు ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల హరిబాబుయాదవ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో జరిగిన సదరు వేడుకల్లో హరియాణాకు చెందిన గోలు, భజరంగి, బాద్‌షా, కోహినూరూ, పంజాబ్‌కు చెందిన రోలాక్స్ తదితర భారీ దున్నలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఎంపీ ఈటల రాజేందర్ హాజరై దున్నలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వరుణ్, అభినందన్, సాయి, సయ్యద్‌అహ్మద్ భక్తియార్, ఖదీర్, సదా పాల్గొన్నారు.

నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో..

చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా నాయకుడు సంపత్‌యాదవ్, దోమలగూడలో ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఎడ్ల హరిబాబు యాదవ్, రాంనగర్ డివిజన్‌లో రవికుమార్‌యాదవ్, లడ్డుయాదవ్, పలువురు యాదవ సోదరులు సదర్ వేడుకల్లో పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సదర్ వేడుకలో దున్నపోతుల విన్యాసాలను తిలకించారు. కార్యక్రమంలో బీజేవైఎం మహంకాళి జిల్లా నగర అధ్యక్షుడు మద్దూరి శివాజీ, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు పాల్గొన్నారు.



దీపావళి పండుగను పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ జి.నాగభూషణం
- రాంనగర్, ఆంధ్రజ్యోతి

వేదవర్ధన తీర్థస్వామికి ఘన స్వాగతం

బర్కత్‌పుర : శిరూరు మఠాధిపతి వేదవర్ధన తీర్థస్వామి నగరానికి వచ్చిన సందర్భంగా భక్తులు ఘన స్వాగతం పలికారు. స్వామిజీ 2026 జనవరి 19న సర్వజ్ఞ పీఠాన్ని అధిష్ఠించనున్న సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా నుంచి రాఘవేంద్రస్వామి బృందావన సమితి వరకు ఈ శోభాయాత్ర జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిజీకి స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ ఈ శోభాయాత్ర కొనసాగింది.

మహిళ అదృశ్యం

బర్కత్‌పుర, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : కర్నూలు నుంచి కాచిగూడకు వచ్చిన మహిళ అదృశ్యమైంది. కాచిగూడ పీఎస్ ఎస్‌ఐ కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉంటున్న కమసమ్మ(40) భర్త చనిపోయాడు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. ఒక కుమార్తె కర్నూలులో నివాసం ఉండగా ఆమెను చూడడానికి వెళ్లింది. తిరిగి ప్రయాణంలో కర్నూలు నుంచి కాచిగూడకు రైలులో వచ్చింది. ఆమె ఇంటికి వెళ్లలేదు. ఆందోళన చెందిన కుమార్తె అర్చన కాచిగూడ పీఎస్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ధోబీ బిల్లులు చెల్లించాలి

రాంనగర్ : మైనార్టీ గురుకులాల ధోబీ బిల్లు లు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక గిరిజ న, మైనార్టీ వికలాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య గురువారం వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాజు, వీరేష్, సుమలత, అనిత, తదతరులు పాల్గొన్నారు.



ఫ్యూర్ ఆర్గనైజేషన్‌తో అంబేడ్కర్ విద్యాసంస్థల ఒప్పందం

రాంనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలు, గ్లోబల్ అంశాలపై అవగాహన కల్పించే అంశాలపై నగరంలోని బాగ్‌లింగంపల్లిలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాసంస్థలు ఫ్యూర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు గ్లోబల్ సీఈఓ డాక్టర్ శైలా తళ్లూరితో గురువారం కళాశాల ఆవరణలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందానికి సంబంధించిన ఎంఓయూ పత్రాలను అంబేడ్కర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ వివేక్, డాక్టర్ శైలా తళ్లూరిలు ఒకరికొకరు ఒప్పంద పత్రాలు అందజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం అంబేడ్కర్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు విద్యా పరిజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ విద్యా సంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ వై విష్ణుప్రియ, యాదగిరి, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్యూర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు శైలా తండూరితో ఎంఓయూ చేసుకుంటున్న అంబేడ్కర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సరోజా వివేక్

టీడీపీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా నరసింహగౌడ్



అంబర్‌పేట : టీడీపీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా జి.నరసింహగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పి.సాయిబాబా, పి.బాల్‌రాజ్‌గౌడ్‌లు ఆయనను అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా ప్రకటించి గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.నరసింహగౌడ్ మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి కల్పించిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.సాయిబాబా, పి.బాల్‌రాజ్ గౌడ్, నగర నాయకుడు వెంకటేష్‌చౌదరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

26న కస్తూరి కూచిపూడి నృత్య కార్యక్రమం

చిక్కడపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాంస్కృతిక సంస్థ కన్నడ నాట్యరంగ ఆధ్వర్యంలో కస్తూరి కూచిపూడి నృత్యకార్యక్రమం ఈనెల 26న సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, డి. రామచంద్ర తెలిపారు. కస్తూరి కూచిపూడి గోదావరి, కావేరీల సంగమం అని బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన నృత్య గురువులు రాజశ్రీ హోళ్ల, మధుమతి కులకర్ణిలు తమ బృందాలతో ఒకే వేదికపైన నృత్యప్రదర్శనలు ఇస్తారని వారు వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధికే ఎత్తుగడ

రాంనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడ వేసిందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో మావంతు ప్రయత్నం చేశాం, కేంద్రంలో బీజేపీపై చూపించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గురువారం పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

కవాడిగూడ : సినీ హీరో ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆలిండియా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఏ.బి.గోవిందరావు పిలుపు మేరకు గురువారం లోయర్ ట్యాంక్‌బండ్ గోశాల వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ నగర అధ్యక్షుడు చక్రం ప్రభాస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ప్రభాస్ ఫ్యాన్స్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభాస్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి సుమారు 300మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ సభ్యులు హనుమంతు, అర్జున్, సాల్మన్, రామ్, నేహల్, సా యికిరణ్, అనిల్, మాధవి, రమేష్ పాల్గొన్నారు.

సురభి పార్కులో ఇంజనీరింగ్ విభాగం పనులు పూర్తి

చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్‌లోని పార్కుల అభివృద్ధి, సుందరీకరణలో భాగంగా వీఅండ్‌టీ కాలనీ సురభిపార్కులో ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులు పూర్తయ్యాయని డివిజన్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కాలనీవాసులతో కలిసి పూర్తయిన పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పావనివినయ్‌కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పనుల్లో కాంపౌండ్‌వాల్ రిపేర్లు, ఫెన్సింగ్, పెయింటింగ్, పార్క్ చుట్టూ మెష్ ఏర్పాటు వాకింగ్ కోసం పాత్‌వే పనులు పూర్తి చేయించామని త్వరలో ఆహ్లాదకరమైన చక్కటి మొక్కలను ఏర్పాటు చేసి స్థానిక కాలనీవాసులకు ఉపయోగకరంగా అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, నేతలు సాయిచంద్, జ్ఞానేశ్వర్, స్థానికులు శ్రీనివాస్, రాజశ్రీ, సువర్ణ, రాజేశ్వర్‌రావు, అఖిల్, కిరణ్ పాల్గొన్నారు.

సోమసింగ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

రాంనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : గోసంరక్షకుడు సోమసింగ్‌పై దాడి చేసి గాయపరిచిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీజేపీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమసింగ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఆపార్టీ చేపట్టిన డీజీపీ ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో భాగంగా పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు చెందిన నాయకులు ముట్టడికి తరలివెళ్లగా వారిని పోలీసులు అరెస్ట్ చేసి ముషీరాబాద్ పీఎస్‌కు తరలించారు. దీంతో అరెస్టును నిరసిస్తూ బీజేపీ నేతలు పీఎస్ ఆవరణలో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, ముషీరాబాద్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రామ్, జాయింట్ కన్వీనర్ ఎం. నవీన్‌గౌడ్, బీజేవైఎం సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, కార్పొరేటర్ సునీత, బీజేపీ నాయకులు పూస రాజు, రవి ప్రసాద్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, గడ్డం నవీన్, రవీందర్, గాజుల కిరణ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు భరత్‌గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, నవీన్‌గౌడ్, శివాజీ

జాతీయస్థాయి హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

అంబర్‌పేట : హాకీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి అండర్ 14 హాకీ క్రీడకు అంబర్‌పేట ప్రేమ్‌నగర్ హైమావతి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆవుల నిరంజన్ తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మానవిక లక్ష్మి బాలికల అండర్ 14 విభాగానికి ఎంపికయ్యారని తెలిపారు. నాసిక్‌లో జరుగనున్న క్రీడా పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు శివ, బాలాజీ, దినేష్, కార్తీక్ పూణెలో జరుగనున్న హాకీ క్రీడలకు ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థి వేణు లక్నోలో నిర్వహించే హాకీ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సబితారెడ్డి, హైమావతి, కోచ్ కార్తీక్ పాల్గొన్నారు.



హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఆవుల నిరంజన్

ప్రజల సహకారంతోనే పండుగలు ప్రశాంతం

ముషీరాబాద్ : ప్రజల సహకారంతోనే పండుగలు, సదరు ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ అన్నారు. గురువారం భోలక్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్‌హుస్సేన్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, డీఐ ఎండీ నదీమ్ హుస్సేన్‌లను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాజీద్ హుస్సేన్, మహమూద్, అక్బర్ అలీ, రిజ్వాన్, తోఫిక్ పాల్గొన్నారు.

అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవాలు

నల్లకుంట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవిని కలిసి శాలువాకప్పి పూలబొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ మాట్లాడుతూ ఫార్మసిస్టలను ఫార్మసీ ఆఫీసర్స్‌గా పేరు మార్పు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య, మధుసూదన్‌రెడ్డి, ప్రసాద్, లావణ్య, నీరజ, సరోజిని, ఉదయ్, నర్సింహులు, మల్లయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వో లలితాదేవిని సత్కరిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు

















ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | అంజిరెడ్డి : 99859 21362